## పట్టుదలతో పని చేద్దాం...

- ప్రభుత్వ పథకాలకు వన్నెతెద్దాం...
- ఉద్యాన పట్టు పరిశ్రమ శాఖ జిల్లా అధికారి ఎం.వి మధుసూదన్

5




# కెరటం న్యూస్

( సామాన్యుడి ఆయుధం )

శనివారం 29 మార్చి 2025 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ


# తెలంగాణ రెవెన్యూ వ్యవస్థలో నూతనోత్సాహం

- రైతులకు మెరుగైన సేవలు, ఉద్యోగులకు భారీగా పదోన్నతులు
- గ్రామ పరిపాలన అధికారుల నియమకంతో రైతులకు చేరువైన రెవెన్యూ సేవలు
- ఇందులో భాగంగానే 10,954 మంది జీపీవోల నియామకం
- గ్రామ స్థాయిలోనే రెవెన్యూ సేవలు అందించాలనే ప్రభుత్వ సంకల్పంను నెరవేర్చే బాధ్యత జీపీవోలదే
- సంక్షేమ, అభివృద్ధి పథకాల ఫలాలను లబ్ధిదారులకు అందించేందుకు మనందరం పునరంకితం కావాలి
- దేశ చరిత్రలో తొలిసారిగా 33 సెలక్షన్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ల పోస్టులను సృష్టించాము
- భూభారతి చట్టంలో తహశీల్దార్లు, ఆర్డీఓలు, అడిషనల్ కలెక్టర్లకు అధికారాల వికేంద్రీకరణ
- సీఎం రేవంత్ రెడ్డికి, రెవెన్యూ శాఖ మంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు
- ఉమ్మడి నల్లగొండ జిల్లా రెవెన్యూ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనంలో తెలంగాణ ఉద్యోగ జేఏసీ చైర్మన్ వి.లచ్చిరెడ్డి



**యాదాద్రి జిల్లా బ్యూరో, కెరటం న్యూస్**

ప్రజా ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన భూ భారతి చట్టంతోనే తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ వ్యవస్థలో నూతనోత్సాహం వచ్చిందని తెలంగాణ రాష్ట్ర ఉద్యోగుల జేఏసీ చైర్మన్ వి.లచ్చిరెడ్డి అన్నారు. రాష్ట్రంలో రైతులకు మెరుగైన సేవలు అందడంతో పాటు, రెవెన్యూ ఉద్యోగులకు భారీగా పదోన్నతులు వస్తున్నాయన్నారు. ప్రతి రెవెన్యూ గ్రామానికి ఒకరు చొప్పున గ్రామ పరిపాలన అధికారులను నియామకం చేయడం వలన రైతులకు రెవెన్యూ సేవలు చెరువ కావడంతో పాటు రెవెన్యూ శాఖ ఉద్యోగులకు పెద్ద ఎత్తున పదోన్నతులు లభిస్తున్నాయన్నారు. దీంతో క్రమంగా రెవెన్యూ వ్యవస్థ బలోపేతం అవుతుందన్నారు. అయితే భూ సమస్యలు లేని రాష్ట్రంగా తెలంగాణను మార్చేందుకు రెవెన్యూ ఉద్యోగులు పునరంకితం కావాలన్నారు. శుక్రవారం ఉమ్మడి నల్లగొండ జిల్లా రెవెన్యూ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని ఓ హొటల్ లో జరిగింది. టీజీఆర్ఎస్ఏ రాష్ట్ర అధ్యక్షుడు బాణాల రాంరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ ఆత్మీయ సమ్మేళనంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జేఏసీ చైర్మన్ వి.లచ్చిరెడ్డి మాట్లాడుతూ భూ భారతి చట్టంతో రెవెన్యూ శాఖ బలోపేతం కావడంతో పాటు రైతులకు గ్రామ స్థాయిలోనే భూ సమస్యలు పరిష్కారం ఆవుతాయన్నారు. గ్రామ స్థాయిలోనే రెవెన్యూ సేవలు అందించాలనే సంకల్పంతో ప్రభుత్వం 10,954 మంది గ్రామ పాలన అధికారులను వ్యక్తిగత ఆప్షన్ల ద్వారా



నియామకం చేస్తుందన్నారు. రెవెన్యూ ఉద్యోగుల ఆకాంక్షకు ప్రభుత్వ సహకారం తోడవడంతో రెవెన్యూ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను సాధించుకున్నామన్నారు. అయితే రాష్ట్రంలో లబ్ధిదారులకు సంక్షేమ, అభివృద్ధి పథకాలను అందించేందుకు రెవెన్యూ ఉద్యోగులు అత్యంత బాధ్యతాయుతంగా పని చేయాలన్నారు. ప్రజా ప్రభుత్వ సహకారంతో దేశ చరిత్రలోనే తొలిసారిగా 33 సెలక్షన్ మిగతా 2లో..

## రైల్వేలో జర్నలిస్టుల రాయితీ పథకం పునరుద్ధరించండి

- రాజ్యసభలో ఎంపీ వద్దిరాజు ప్రసంగం

4




## బార్ అసోసియేషన్ అధ్యక్షుడుగా తొండపు

3



## పేదల భూములను ఆక్రమించుకున్న రామోజీ ఫిల్మ్ సిటీ యజమాన్యంపై చర్య తీసుకోవాలి

- సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ అక్రమ అరెస్టును ఖండించండి

2



## పేదల భూములను ఆక్రమించుకున్న రామోజీ ఫిల్మ్ సిటీ యజమాన్యంపై చర్య తీసుకోవాలి

- సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ అక్రమ అరెస్టును ఖండించండి




**ఖమ్మం త్రీ టౌన్, కెరటం న్యూస్**

పేదల ఇండ్ల స్థలాలను భూములను ఆక్రమించుకున్న రామోజీ ఫిలిం సిటీ యాజమాన్యం భూములు పరిశీలించటానికి పేదల పక్షాన వెల్లి పోరాట నిర్వహిస్తున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ అక్రమ అరెస్టులు ఖండించాలని ఈరోజు సిపిఎం త్రీ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన నిర్వహించడం జరిగింది. అనంతరం ఫిష్ బొమ్మ దగ్గర నిరసన నిర్వహించడం జరిగింది అనంతరం సిపిఎం త్రీ టౌన్ కార్యదర్శి భూక్యా శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సభలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్ మాట్లాడుతూ రామోజీ ఫిల్మ్ సిటీ పరిధిలోని 360 ఎకరాల్లో 870 కుటుంబాలకు పేదలకు గత ప్రభుత్వం పట్టలిచ్చారు.ఆభూమి దగ్గరికి పేదలను పోనీయకుండా అడ్డంగా గోడ కట్టిన రామోజీ ఫిల్మ్ సిటీ యాజమాన్యం చర్యలను ఖండిస్తూ పట్టా లున్న పేదలు ప్రతిఘటించి చేస్తున్న పోరాటానికి అండగా వెళ్లిన సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ నీ స్థానిక పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. పట్టా బూములున్న పేదలకు ధనవంతులకు( రామోజీ ఫిల్మ్ సిటీ యజమాని ) మధ్య జరుగుతున్న ఈ పోరులో అధికార కాంగ్రెస్ ప్రభుత్వం ఎవరి పక్షాన ఉండాలనుకుంటున్నదో స్పష్టం చేయాలని ఈ సందర్భంగా చేసిన ప్రకటనలో ఆయన డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న ఈ సమస్యను త్వరగా పరిష్కరించాలని ప్రభుత్వ అధికారులు ,వారి భూమి దగ్గరికి పోనీయకుండా అడ్డుకుంటున్న రామోజీ ఫిల్మ్ సిటీ యాజమాన్యాన్ని నిలువరించాలని ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు తక్షణమే ప్రభుత్వం స్పందించి పేద ప్రజలకు పట్టాలు ఇచ్చి వారిని ఆదుకోవాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు యర్రా శ్రీనివాసరావు సిపిఎం డివిజన్ కార్యదర్శివర్గ సభ్యులు వజినేపల్లి శ్రీనివాస్ రావు, 35వ డివిజన్ కార్పొరేటర్ యల్లంపల్లి వెంకట్రావు డివిజన్ కమిటీ సభ్యులు ఎస్ కే హిమం, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు శీలం వీరబాబు, కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ కే సైదులు యర్రా మల్లికార్జున్ త్రీ కమిటీ సభ్యులు వేల్పుల నాగేశ్వరరావు, పాశం సత్యనారాయణ, ఎస్కే మస్తాన్ ఎస్కే అమీనా ,జి పున్నయ్య, బండారు సునీత , మీనాల మల్లికార్జున్, హెచ్ పీరయ్య ఆంటోనీ సోమనబోయిన వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## బొనగిరి ఉప్పలయ్య కుటుంబానికి పరామర్శ



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

ఖమ్మం రూలర్ మండలం మంగళ గూడెం గ్రామానికి చెందిన కవులు రైతు అప్పుల బాధతో మృతి చెందిన బొనగిరి ఉప్పలయ్య కుటుంబాన్ని శుక్రవారం మంగళ గూడెం గ్రామం వెల్లి తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు దొండపాటి రమేష్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మిడకంటి వెంకట్ రెడ్డి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎడ్లపల్లి శంకరయ్య ఏలూరు భాస్కరరావు కృష్ణయ్య లు పరామర్శించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టి చేతికొచ్చిన మిర్చి పంటకు గిట్టుబాటు ధర లేక రైతు అప్పులు తీరక మనోవేదన గురై ఆత్మహత్యలు చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడదని వారి ఆవేదన వ్యక్తం చేశారు రైతు ఆత్మహత్యలు నివారించడానికి మిర్చి కింటాకు 25 వేల రూపాయలు ధర కల్పించి మిగతా పంటల కు గిట్టుబాటు ధర కల్పించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు మంగళ గూడెం గ్రామానికి చెందిన ఆత్మహత్య చేసుకున్న మిర్చి కౌలు రైతు బోనగిరి ఉప్పలయ్య కుటుంబానికి ప్రభుత్వం నుండి 25 లక్షలు ఆర్థిక సహాయం అందించి అన్ని విధాలుగా ఆ కుటుంబాన్ని ఆదుకోవాలనివారు ప్రభుత్వాన్ని కోరారు.

# తెలంగాణ రెవెన్యూ వ్యవస్థలో నూతనోత్సాహం




(మొదటిపేజీ తరువాయి..)

గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ల పోస్టులను సాదించామన్నారు. అలాగే గతంలో ధరణిలో తహశీల్దార్లకు, ఆర్డీఓలకు, అడిషనల్ కలెక్టర్లకు అధికారాలు లేని కారణంగా రైతుల సమస్యలు సత్వరం పరిష్కరించే పరిస్థితి లేదన్నారు. కానీ త్వరలోనే అమల్లోకి రాబోతున్న భూ భారతి చట్టంలో తహశీల్దార్లకు ఆర్డీఓలకు, అడిషనల్ కలెక్టర్లకు అధికారాల వికేంద్రీకరణ జరిగిందన్నారు.

భూ భారతి చట్టం ద్వారా రాష్ట్ర రాజధానిలోని సీసీఎల్ఏ నుండి గ్రామ పరిపాలన అధికారి వరకు అధికారాల వికేంద్రీకరణ జరగడంతో భూ సమస్యలు సత్వరం పరిష్కారం అవుతాయన్నారు. జీపీవోల వలన రైతులకు గ్రామ స్థాయిలో సేవలు అందడంతో పాటు సత్వర సేవలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అర్హుల ఎంపిక పారదర్శకంగా జరుగుతుందన్నారు. ప్రజా పాలనలో ప్రభుత్వం ఒకవైపు రెవెన్యూ వ్యవస్థ బలోపేతం చేస్తూనే... మరోవైపు రైతులకు, ప్రజలకు మెరుగైన రెవెన్యూ సేవలను క్షేత్రస్థాయిలోనే అందించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేస్తుందన్నారు. నాడు రైతులకు, ప్రజలకు దూరాభారమైన రెవెన్యూ సేవలు త్వరలోనే గ్రామ స్థాయిలోనే అందుతాయన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారితో పాటు, రాష్ట్ర మంత్రివర్గం, రెవెన్యూ శాఖ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నవీన్ మిట్టల్ గారు మరియు ప్రభుత్వ పెద్దల, ఉన్నతాధికారుల అందరి సహకారంతో అనతి కాలంలోనే అనేక చారిత్రిక విజయాలను తెలంగాణ ఉద్యోగ జేఏసీ ఆధ్వర్యంలో సొంతం చేసుకోవడం జరిగిందన్నారు. రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగులకు కొండంత అండగా నిలిచిన ప్రభుత్వానికి శిరస్సు వంచి నమస్కరిస్తున్న అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగుల ఫ్రెండ్లీ ప్రభుత్వం ఉందన్నారు. ఈ క్రమంలోనే రాష్ట్రంలోని అన్ని శాఖల ఉద్యోగులకు అండగా నిలుస్తుందన్నారు. తెలంగాణ ప్రభుత్వ సహకారంతో అనేక విజయాలు సాధించిన రెట్టించిన ఉత్సాహంతో ప్రభుత్వ ఉద్యోగులు ప్రజా సంక్షేమానికి పునరంకితం కావాలని ఆయన ఆకాంక్షించారు.

**క్షేత్రస్థాయికి రెవెన్యూ సేవలు..**

వాస్తవానికి గతంలో తెలంగాణ ప్రాంతంలో రెవెన్యూ వ్యవస్థ గ్రామ సచివాలయ కేంద్రంగా ఉండేది. భూ రికార్డులు కూడా గ్రామ పంచాయతీ కార్యాలయంలోనే ఉండేవి. రైతులకు ఏ భూ సమస్య వచ్చినా గ్రామ స్థాయిలోనే పరిష్కారం అయ్యేది. కానీ ఎన్టీఆర్ ప్రభుత్వంలో రెవెన్యూ పరిపాలన సంస్కరణలతో పటేల్ పట్వారీ వ్యవస్థను రద్దు చేసి రెవెన్యూ వ్యవస్థను మండల కేంద్రాలకు మార్చారు. తదనంతరం రాజశేఖర్ రెడ్డి మళ్లీ గ్రామ రెవెన్యూ వ్యవస్థ ను పునరుద్ధరించారు. అయితే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో చేపట్టిన భూ సంస్కరణలతో ఏకంగా భూ సమస్యల పరిష్కార వేదిక జిల్లా కేంద్రానికి చేరడంతో రైతుల ఇబ్బందులు వర్ణనాతీతం. అయితే తాజాగా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో మళ్లీ గ్రామీణ స్థాయి రెవెన్యూ వ్యవస్థ క్రమంగా బలోపేతం అవుతుం



దని లచ్చిరెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.

**తక్కువ సమయంలోనే ఎక్కువ విజయాలు...**

దేశ చరిత్రలోనే తొలిసారిగా 33 సెలక్షన్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ల పోస్టులను సాధించడంతో పాటు స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ల పోస్టుల సంఖ్యను పెంచడం, గ్రామ స్థాయిలో రెవెన్యూ సేవలను అందుబాటులోకి తెచ్చేందుకు గ్రామానికో అధికారి చొప్పున 10,954 జీపీవో పోస్టుల ఏర్పాటు మనకు అతిపెద్ద విజయాలుగా లచ్చిరెడ్డి అభివర్ణించారు. అలాగే జీఓ నం.317 రాష్ట్రంలో ఉద్యోగులను చిన్నాభిన్నం చేసిందన్నారు. ఉద్యోగులుగా ఉన్న భార్యాభర్తలకు సైతం చెట్టుకొక్కరికి పుట్టకొక్కరికి పోస్టింగ్ లు ఇచ్చారన్నారు. జేఏసీ ఉద్యమ ఫలితంగా ఉద్యోగుల ఆంక్షలను, 317 జీవోలోని నిబంధనలను ప్రభుత్వం సడలించిందన్నారు. ముఖ్యంగా స్పోజ్, మెడికల్, తదితర కోణాలలో ప్రభుత్వం ఉద్యోగుల బదిలీలకు అవకాశం కల్పించిందన్నారు. అలాగే రాష్ట్రంలో కొత్త రెవెన్యూ డివిజన్లు, కొత్త మండలాలలో పోస్టుల మంజూరు, జూనియర్ అసిస్టెంట్ల నుంచి డిప్యూటీ కలెక్టర్లు వరకు పదోన్నతులు సాధించడం, తహశీల్దార్లు, ఆర్డీఓలు, అడిషనల్ కలెక్టర్లకు గతంలో కొల్పోయిన అధికారాలను భూభారతి చట్టం-2025తో పునరుద్ధరణ జరిగిందన్నారు. అలాగే ఆప్షన్ల పద్ధతిలో జీపీవో నియామకం చేయడం తెలంగాణ రాష్ట్ర ఉద్యోగ జేఏసీ సాధించిన విజయాలన్నారు. అలాగే వేరువేరు జిల్లాలకు బదిలీ అయిన ఉద్యోగులను తిరిగి సొంత జిల్లాలకు తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్నామన్నారు. సుమారు 10 ఏళ్ల తర్వాత 330 మందిని అధికారికంగా అవుట్‌సోర్సింగ్ టైపిస్ట్ కమ్ కంప్యూటర్ ఆపరేటర్లుగా గుర్తించడం జరిగిందన్నారు. 670 మంది ఫీల్డ్ అండ్ టెక్నికల్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను ప్రైవేట్ యాజమాన్యం నుండి ప్రభుత్వ కార్పొరేషన్‌కు బదిలీ చేసేందుకు శాయాశక్తుల కృషి చేస్తున్నామన్నారు. అలాగే 61 సంవత్సరాలు పై బడిన వీఆర్ఏలను సర్దుబాటు చేసి ఆ కుటుంబాలకు న్యాయం చేసేలా, అలాగే కారుణ్య నియామకాలను చేపట్టేలా ప్రభుత్వంపై వత్తిడి తీసుకువచ్చేందుకు ప్రయత్నం చేస్తున్నాము. వీటితో పాటు రెవెన్యూ ఉద్యోగులుగా మనం ఎదుర్కొంటున్న ఇబ్బందులు, మనం కోరుకుంటున్న సంక్షేమం, ఇతర శాఖాపరమైన పదోన్నతులు, బదిలీలు మరియు సీనియారిటీ అంశాల గురించి మనమంతా ఒక చోట కలిసి చర్చించుకోవాల్సిన సందర్భం ఆసన్నమైందన్నారు. ఈ క్రమంలోనే రాష్ట్రంలోని ఉమ్మడి జిల్లాలను యూనిట్‌గా తీసుకొని మనందరం ఆత్మీయ సమ్మేళనాలను నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. సమీప భవిష్యత్తులో మరిన్ని విజయాలను సాధించుకుంటామని జేఏసీ ఛైర్మన్ వి.లచ్చిరెడ్డి దీమా వ్యక్తం చేశారు. అయితే ఈ ఆత్మీయ సమ్మేళనంలో ప్రముఖ వాగ్గేయకారుడు, తెలంగాణ ఉద్యకారుడు ఏపూరి సోమన్న ఆట, పాటలు సభికులను ఉత్సాహపర్చాయి. ఈ ఆత్మీయ సమ్మేళనంలో డిప్యూటీ కలెక్టర్ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణ, కోశాధికారి వెంకట్ రెడ్డి, టీజీటీఏ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు ఎస్.రాములు, రమేష్ పాక, టీజీఆర్ఎస్ఏ రాష్ట్ర అధ్యక్షకార్యదర్శులు బాణాల రాంరెడ్డి, వి.భిక్షం, కోశాధికారి మల్లేశం, పూర్వపు వీఆర్వోల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గరిక ఉపేందర్ రావు, భువనగిరి ఆర్డీవో కృష్ణారెడ్డి, చౌటుప్పల్ ఆర్డీవో శేఖర్ రెడ్డి, ఎస్డీసీ డిప్యూటీ కలెక్టర్ జగన్నాథం, టీజీటీఏ సెక్రటరీ జనరల్ పూల్ సింగ్, టీజీటీఏ మహిళా విభాగం అధ్యక్షులు పి.రాధ, టీజీటీఏ రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ చిల్ల శ్రీనివాస్, టీజీఆర్ఎస్ఏ మహిళా విభాగం అధ్యక్షురాలు సుజాత చౌహాన్, టీజీఆర్ఎస్ఏ సీసీఎల్ఏ విభాగం అధ్యక్షులు కృష్ణ చైతన్య, టీజీటీఏ నల్లగొండ జిల్లా అధ్యక్షులు పి. శ్రీనివాస్, జనరల్ సెక్రటరీ జీ. దశరథ, సూర్యాపేట జిల్లా అధ్యక్షులు ఆర్. అమీన్ సింగ్, జనరల్ సెక్రటరీ బి. రామకృష్ణ రెడ్డి, యాదాద్రి, సూర్యాపేట, నల్లగొండ జిల్లా తహసీల్దార్లు,
టీజీఆర్ఎస్ఏ నల్లగొండ జిల్లా అధ్యక్షుడు ఎస్. కుమార్ రెడ్డి, జనరల్ సెక్రటరీ రామకృష్ణ, సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు ఎం. రాంరెడ్డి, జనరల్ సెక్రటరీ బి.కట్లమయ్య, యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు కె. వెంకట్ రెడ్డి, జనరల్ సెక్రటరీ బి. పల్లవి ఉమ్మడి జిల్లాల నుండి తరలివచ్చిన రెవెన్యూ ఉద్యోగులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

# బార్ అసోసియేషన్ అధ్యక్షుడగా తొండపు





**ఖమ్మం లీగల్, కెరటం న్యూస్**

గురువారం జరిగిన ఖమ్మం జిల్లా బార్ అసోసియేషన్ ఎన్నికలలో అధ్యక్షుడి గా సీనియర్ న్యాయవాది తొండపు వెంకటేశ్వరరావు గెలుపొందినారు. తల్లాడ మండలం వెంగళ పేట గ్రామానికి చెందిన వెంకటేశ్వరరావు సాధారణ రైతు కుటుంబానికి చెందిన వాడు. న్యాయశాస్త్రంలో నాగార్జున యూనివర్సిటీ నుండి 1990లో లా పట్టా పొందినాడు. అదే సంవత్సరం లో ఉమ్మడి రాష్ట్ర బార్ కౌన్సిల్ లో ఎన్ రోల్ చెసుకున్నారు. ఖమ్మానికి చెందిన సీనియర్ న్యాయవాది బోడేపూడి వెంకటేశ్వరరావు దగ్గర జూనియర్ గా పనిచేశాడు. గురువారం ఉదయం 10గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ నిర్వహించారు. మొత్తం 816 ఓట్ల కు గాను 717 మంది న్యాయవాదులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.



అని ఎన్నికల అధికారి ప్రకటించారు. అధ్యక్షు పదవికి ముగ్గురు పోటి పడగా ఇద్దరి మధ్యనే ప్రదాన పోటి జరిగింది. అధ్యక్షునిగా తొండపు వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షు పదవికి విజయశాంత ప్రధాన కార్యదర్శి గా గద్దల దిలిప్ కుమార్, క్రీడా కార్యదర్శి పదవికి గాను కే వి. వి లక్ష్మి, గ్రంథాలయ కార్యదర్శి పదవికి గాను ఎస్. రాంబాబు ఏన్నికైనట్లు ఏన్నికల అధికారి సర్వదేవబట్ల సోమశేఖర్ శర్మ ప్రకటించారు. ఫలితాల అనంతరం న్యాయవాదులు సంబరాలు చేసుకున్నారు. నూతన కార్యవర్గానికి సీనియర్, జూనియర్, మహిళా న్యాయవాదులు అభినందనలు తెలిపారు. నూతన కార్యవర్గం న్యాయవాద సమస్య ల పట్ల అంకిత బావంతో పనిచేస్తామని తెలిపారు. జాయింట్ సెక్రటరీ పోస్టుకు మేకల నవీన్ కుమార్, ట్రెజరర్ పోస్ట్ కు పి. నర్సింహరావు, మహిళా ప్రతినిధిగా పి. ఇందిరా లు ఏకగ్రీవంగా ఏన్నికైనట్లు ఏన్నికల అధికారి తెలిపారు.

## మొక్కజొన్నల కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలి

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**



రాష్ట్ర ప్రభుత్వం మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ప్రారంభిం చకపోవటం వలన దళారులు తక్కువ ధరకు కొనుగోలు చేస్తున్నారని, వెంటనే కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి మార్కెఫెడ్ ద్వారా కొనుగోలు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మద్దతు ధరలు 2225 రూ.లు క్వింటాల్కు ప్రభుత్వం నిర్ణయించగా, 2000 రూ.లకే దళారులు కొంటున్నారని, మద్దతు ధరలకు ప్రభుత్వం కొనుగోళ్ళు ప్రారంభించాలన్నారు. ఖమ్మం జిల్లాలో సుమారు లక్షా యాభైవేల ఎకరాలలో పంట వేశారని, సుమారు 50 కేంద్రాలు ప్రారంభించి కొనుగోలు చేయాలన్నారు. మద్దతు ధరలు శాస్త్రీయంగా లేవన్నారు. దిగుబడి ఖర్చులు పెరిగిపోయినా దానికి తగిన విధంగా మద్దతు ధరలు పెంచడంలో కేంద్రం విఫలమైందన్నారు. ఎం.ఎస్.పి. బోర్డులో రైతు ప్రతినిధులు లేకపోవటమే కారణమన్నారు. ఇప్పటికైనా మద్దతు ధరలు సవరించి కనీసం 2500 రూ.లు ప్రకటించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మొక్కజొన్న పంటకు గతంలో హామీ యిచ్చినట్లు బోనస్ ప్రకటించాలన్నారు.

# త్రివేణి పాఠశాలలో ఇఫ్తార్ విందు రంజాన్ వేడుకలు







**ఖమ్మం ఎడ్యుకేషన్, కెరటం న్యూస్**

రంజాన్ మాసం సందర్భంగా త్రివేణి పాఠశాలలో నిన్న ఇఫ్తార్ విందును జరుపుకున్నారు. రంజాన్ మాసంలో ముస్లిలు ఉపవాసం చేస్తూ నెల అంతా ఆధ్యాత్మిక చింతనతో గడుపుతారు. ఈ సందర్భంగా వారు ఉపవాస దీక్షలో ఉండి కఠినమైన నియమాలను పాటిస్తారు వీటన్నిటిని వివరిస్తూ త్రివేణి పాఠశాల లో ఈ రోజు రంజాన్ వేడుకలను నిర్వహించడం జరిగింది. త్రివేణి విద్యార్థులు కుల మతలాకు అతీతంగా పాటలు పాడి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ శాంతి సహనం ఇస్లాం మూల సూత్రాలని వాటిని పాటించి సమాజంలో శాంతిని నెలకొల్పాలని ఆకాంక్షించారు అలాగే పాఠశాలలోని ముస్లిం విద్యార్థులు విద్యార్థులు సాంప్రదాయ దుస్తుల్లో పాఠశాలకు హాజరై వేడుకల్లో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ త్రివేణి పాఠశాలలో అన్ని పండుగలు నిర్వహించడం ద్వారా విద్యార్థిని విద్యార్థులకు అన్ని రకాల మత సాంప్రదాయాలపై అవగాహన కల్పిస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో కృష్ణవేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు త్రివేణి పాఠశాల సి.ఆర్.ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా అశోక్ క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ దావత్ లతో సోదరభావం, ఐక్యత పెంపుపొందుతాయి: ఆర్జేసి కృష్ణ





**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ముస్లిం సోదరులు నిర్వహించుకునే ఇఫ్తార్ దావత్ లు సోదర భావంతో పాటు ఐక్యతను చాటి చెప్తాయని బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గుండాల కృష్ణ పేర్కొన్నారు.ఖమ్మం ఎస్ బి ఐ టి విద్యార్ధుల ఆహ్వానం మేరకు శుక్రవారం ఆయన ఖిల్లా బజార్ లో జరిగిన ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన ముస్లింలతో కలిసి నమాజ్ చేసారు.అనంతరం ముస్లిం పెద్దలు కృష్ణ కు ఖురాన్ గ్రంధాన్ని బహుకరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 30 రోజుల కఠోర ఉపవాస దీక్షలతో కొనసాగే మాసం రంజాన్ మాసమని దాన ధర్మాలకు నెలవు రంజాన్ మాసమని అన్నారు.నెలవంక దర్శనంతో ఆరంభమైన ఉపవాస దీక్షలు 30 రోజుల తర్వాత మరల నెలవంక పునః దర్శనంతో ముగుస్తాయన్నారు ముస్లీం లు జరుపుకొనే అతిపెద్ద పండుగ రంజాన్ పండుగ అని వ్యాఖ్యానించారు .కఠోర ఉపవాస దీక్షలతో నిర్వహిస్తున్న ముస్లిం సోదర సోదరీ మణులందరికీ ముందస్తుగా రంజాన్ పండుగ శు భాకాంక్షలు తెలిపారు. రంజాన్ మాసంలో ఐదు పూటల నమాజ్ తో పాటు రంజాన్ ప్రత్యేక తరావిహ్ నమాజును ఆచరిస్తూ మమ్మద్ ప్రవక్త చూపిన మార్గంలో పయనిస్తూ.. భక్తి శ్రద్ధలతో, దివ్య ఖురాన్ పఠనంతో, ఫిత్రా, జకాత్ లతో జరుపుకునే త్యోహార్ రంజాన్ పండుగ అని ఆయన ఉద్ఘాటించారు..ఈ కార్యక్రమం లో ఎస్. డి.ఖాసీం పాషా, ఎండి.సమీర్,ఎం.డి. షమీ,అసద్, ముతహర్ యూత్ లీడర్లు అల్సద్,ఎస్.బి. ఐ.టి. విద్యార్థులు తాజ్ సాజద్ ఫారాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ ఆర్ ఎస్ రాయితీ గడువు పెంచండి: శ్రీకాంత్, వై విక్రమ్



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఎల్ అర్ ఎస్ ( లే అవుట్ రెగ్యులరైజేషన్ ) స్కీమ్ 25 శాతం రాయితీ గడువు పెంచాలని డిమాండ్ చేస్తూ సీపీఎం పార్టీ ఖమ్మం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం కార్పొరేషన్ కార్యాలయంలో ఇంజనీరింగ్ ఈఈ కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్, ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్ మాట్లాడుతూ ఆన్ లైన్ లో వివిధ కారణాలతో కొన్ని వేల దరఖాస్తులు పెండింగ్లో ఉన్నాయని వాటిపై ప్రతీ దరఖాస్తుదారుడిని అధికారులు పిలిచి వివరించగా అర్థం అయిరీతిలో తెలియజేయాలని డిమాండ్ చేశారు. వేల మంది దరఖాస్తుదారలకు పెండింగ్ లో వుండటానికి గల కారణాలను వివరించాలని కోరారు. ఫోన్ ల ద్వారా సమాచారం చెప్పడం, లేదా స్వయంగా సమస్య ఎక్కడ ఆగిందో వారికి వివరణలు ఇవ్వాలని కోరారు. చెరువు శిఖం భూములు, మున్నీరు బఫర్ జోన్ల భూములు, వాగులు, మరియు ప్రభుత్వ భూముల్లో కూడా వేసిన వెంచర్స్ లాంటి వాటిలో దరఖాస్తులు పరిస్థితి ఏమిటి అనేది కమిషనర్ వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. వైట్ రేషన్ కార్డు వున్నవారికి 25/ రాయితీ ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో భుక్యా శ్రీనివాసురావు, బోడపట్ల సుదర్శన్ వజేనేపల్లి శ్రీనువాసురావు, ఎల్లంపల్లి వెంకట్రావు, SK నాగులు మీరా, ఇమామ్, నర్రా రమేష్, మెహరిన్నిసా బేగం, కె శ్రీనువాసురావు, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రి కుమారస్వామితో ఎంపీ వద్దిరాజు భేటీ

**ఢిల్లీ బ్యూరో, కెరటం న్యూస్**



రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర కేంద్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి డి.కుమారస్వామితో శు క్రవారం మధ్యాహ్నం భేటీ అయ్యారు.ఎంపీ రవిచంద్ర పార్లమెంటులోని మంత్రి ఛాంబర్ లో ఆయన్ను కలిసి ఆదిలాబాద్ వద్ద ఉన్న సిమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) ప్లాంటును పునరుద్ధరించాల్సిందిగా కోరుతూ వినతిపత్రం అందజేశారు. వెనుకబడిన ఆదిలాబాద్ జిల్లాను అభివృద్ధి చేయడంలో భాగంగా నెలకొల్పిన ఈ పరిశ్రమ కొన్నేళ్లుగా మూతపడడంతో కార్మికులు,వారి కుటుంబ సభ్యులు రోడ్డున పడ్డారని ఎంపీ రవిచంద్ర మంత్రి కుమారస్వామికి వివరించారు.ఈ విషయమై మాజీ మంత్రి జోగు రామన్న నాయకత్వాన కార్మిక నాయకులతో కూడిన ఒక ప్రతినిధి బృందం వచ్చే నెల 2వతేదీన ఢిల్లీ వస్తున్నదని,వారు కలిసేందుకు అపాయింట్ మెంట్ ఇవ్వాల్సిందిగా ఎంపీ వద్దిరాజు కోరగా, మంత్రి కుమారస్వామి సానుకూలంగా స్పందించారు.

## రైల్వేలో జర్నలిస్టుల రాయితీ పథకం పునరుద్ధరించండి

- రాజ్యసభలో ఎంపీ వద్దిరాజు ప్రసంగం




**ఢిల్లీ బ్యూరో, కెరటం న్యూస్**

రైల్వేలో జర్నలిస్టుల రాయితీ పథకాన్ని పునరుద్ధరించాల్సిందిగా రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. జర్నలిస్టులలో చాలా వరకు తక్కువ,మధ్య తరగతి ఆదాయ వర్గాలకు చెందిన వారేనని,తమ విధి నిర్వహణలో భాగంగా ప్రతినిత్యం రైళ్లలో ప్రయాణాలు చేస్తుంటారన్నారు. ఎంపీ వద్దిరాజు రాజ్యసభలో గురువారం మాట్లాడుతూ, కోవిడ్ కారణంగా ఎత్తేసిన రాయితీ పథకాన్ని తిరిగి ప్రవేశపెడుతూ వారిపై ఆర్థిక భారం పడకుండా సాయం చేయాల్సిందిగా రైల్వే మంత్రిత్వ శాఖను కోరారు.రైలు ప్రయాణాల సందర్భంగా గతంలో మాదిరిగా 50శాతం రాయితీని పునరుద్ధరించాల్సిందిగా పాత్రికేయులు,వారి సంఘాలు మూడేళ్లుగా కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తులు చేస్తుండడాన్ని ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజు గుర్తు చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో నాలుగో స్థంభంగా సమాజానికి తమ విలువైన సేవలందిస్తున్న జర్నలిస్టులకు రైల్వే టిక్కెట్లలో 50% రాయితీ కల్పించడమనేది సమంజసం,సముచితమని ఎంపీ రవిచంద్ర చెప్పారు.అలాగే, రాజ్యసభలో మాట్లాడిన తర్వాత ఎంపీ వద్దిరాజు రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ ను పార్లమెంటులోని ఆయన ఛాంబర్ లో కలిసి ఈ మేరకు వినతిపత్రం అందజేయగా,ఆయన వెంటనే సానుకూలంగా స్పందిస్తూ అధికారులకు తగు ఆదేశాలిచ్చారు.

## పిఆర్‌సి వెంటనే ప్రకటించాలి

- టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.రాజు డిమాండ్




**వనం నాగయ్య, కెరటం న్యూస్**

కొత్తగూడెం లో టీఎస్ యుటిఎఫ్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి అప్పారి వెంకటస్వామి వర్ధంతి సభ టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యాలయం టీచర్స్ భవన్ నందు జిల్లా కోశాధికారి ఎస్ వెంకటేశ్వర్లు గారి అధ్యక్షతన జరిగినది. ఈ వర్ధంతి సభలో ముఖ్యఅతిథిగా టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి రాజు గారు మాట్లాడుతూ అప్పారి వెంకటస్వామి గారు తన జీవితమంతా ఉపాధ్యాయుల హక్కుల కోసం పోరాడారని, వారి త్యాగాల ఫలితంగానే ఈరోజు ఉపాధ్యాయులు అనుభవిస్తున్న అనేక సౌకర్యాలు వచ్చాయని తెలిపారు. ఈ సందర్భంగా ప్రస్తుతం ఉపాధ్యాయులు అనేక రకాల సమస్యలతో ఉన్నారని, ఉపాధ్యాయ ఉద్యోగులకు వెంటనే పిఆర్సిని విడుదల చేయాలని, పెండింగ్లో ఉన్నటువంటి డి ఏ లను వెంటనే విడుదల చేయాలని, ఈ కుబేర్ లో పెండింగ్ లో ఉన్న బిల్లులు వెంటనే చెల్లించాలని, రిటైర్ అయిన ఉపాధ్యాయుల కు రావలసిన అన్ని రకాల ప్రయోజనాలను వెంటనే విడుదల చేసి వారిని ఆర్థికంగా ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.వెంకటేశ్వర్లు, జిల్లా ఉపాధ్యక్షులు ఎం రాజయ్య, జిల్లా కోశాధికారి ఎస్ వెంకటేశ్వర్లు, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ ఎం సత్యనారాయణ, జిల్లా కార్యదర్శి ఎం పద్మారాణి ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ కన్వీనర్, %ణ% దాసు, వివిధ మండలాల బాధ్యులు ఎం రామ్దాస్, వి .బాలకృష్ణ, బి. మీరు, ఏ వీరన్న, ఎం రాజేశ్వరరావు, జి నాగేశ్వరరావు, బి రామచందర్, నరసింహారావు, సకినం బాలకృష్ణ, ఎం శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# పంజాబ్ రైతులపై నిర్బంధం ఎత్తివేయాలి

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు వ్యతిరేక వ్యవసాయ విధానాలకు వ్యతిరేకంగా పంజాబ్ లో జరుగుతున్న రైతు ఉద్యమం పై జరుగుతున్న నిర్బంధం ఆపాలని, కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన నూతన జాతీయ వ్యవసాయ మార్కెట్ విధాన పత్రం ఉపసంహరించుకోవాలని, వ్యవసాయ ఉత్పత్తుల కనీస మద్దతు ధరలకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ సంయుక్త కిసాన్ మోర్చ పిలుపు మేరకు దేశవ్యాప్తంగా కలెక్టర్ కార్యాలయాలు వద్ద నిరసన లో భాగంగా ఖమ్మం కలెక్టరేట్ ఎదుట రైతులు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మాదినేని రమేష్, అఖిల భారత ఐక్య కిసాన్ సంఘం జిల్లా అధ్యక్షుడు మలీదు నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సభలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, అఖిల భారత ఐక్య కిసాన్ సంఘం రాష్ట్ర నాయకులు గుర్రం అచ్చయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతుల ఉద్యమం జరిగినప్పుడు హామీ ఇవ్వడం , హామీ అమలు చేయకపోవడం అనావయతీ అయింది అన్నారు, 2020 నవంబర్ 26 నుంచి 13 నెలల పాటు దేశ రాజధాని ఢిల్లీ సరిహద్దుల్లో జరిగిన రైతు ఉద్యమం సందర్భంగా వ్రాతపూర్వకంగా కేంద్ర ప్రభుత్వం హామీ ఇచ్చి అమలు చేయలేదని అన్నారు. కనీస మద్దతు ధర చట్టబద్ధత కోరుతూ, వ్రాతపూర్వకంగా కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని గత నవంబర్ 26 నుంచి రైతు నేత జగ్జత్ సింగ్ దల్లేవాల్ చెప్పటిన నిరాహారదీక్ష సందర్భంగా కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ నాయకత్వం లో రైతు ఉద్యమ నేతలతో చర్చలు జరిపి హామీ అమలు చేస్తామని మరో హామీ ఇచ్చారు అని అన్నారు, పంజాబ్ లో జరుగుతున్న రైతు ఉద్యమం అణిచివేత లో భాగంగా తీవ్ర నిర్బంధం కు అక్కడ రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం పాల్పడడం సరికాదని అన్నారు, నిర్బంధం ఎత్తివేయాలి అని




డిమాండ్ చేశారు, నూతన వ్యవసాయ మార్కెట్ విధాన పత్రం ఉపసంహరించుకోవాలని వ్యవసాయ ఉత్పత్తుల కనీస మద్దతు ధరలకు




చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. ఖమ్మం జిల్లాలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు వెంటనే ప్రారంభించాలి అని ఇప్పటికీ జిల్లా లో గత పది రోజులుగా మొక్కలు కొనుగోలు ప్రారంభం అయింది అని వారం రోజులు క్రితం క్వింటాళ్ల కు రూ 2600 ధర ఉంటే నేడు 2000 కు పడి పోయింది అని అన్నారు ఖమ్మం జిల్లాలో లక్ష లోపు బ్యాంకు రుణం ఉన్న లక్ష మంది రైతులకు రుణమాఫీ కాలేదు అని రాష్ట్ర మంత్రి వర్గంలో కీలక పోర్ట్ఫోలియో ఉన్న ముగ్గురు జిల్లా మంత్రులు భాధ్యత తీసుకుని జిల్లా రైతులకు అన్యాయం జరుగకుండా చూడాలని కోరారు ఈ కార్యక్రమంలో అఖిల భారత ఐక్య కిసాన్ సంఘం జిల్లా కార్యదర్శి అవుల వెంకటేశ్వర్లు,తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ కె మీరా, దుగ్గి కృష్ణ, తోట వెంకటరెడ్డి,కుసుపూడి మధు, బాణాల శ్రీనివాసరావు, బోడేపూడి వీరభద్రం, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు మేరుగు సత్యనారాయణ, ఉపాధ్యక్షులు ఎర్రా శ్రీనివాసరావు, ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బద్దెల వెంకయ్య, కార్యదర్శి తిమ్మిడి హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు. అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి కి రైతు సమస్యలు పై సంయుక్త కిసాన్ మోర్చ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ వెంటనే ఖమ్మం జిల్లా లో మొక్క జొన్న కోనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.

# రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో ఎంపీ రవిచంద్ర భేటీ

**ఢిల్లీ బ్యూరో, కెరటం న్యూస్**

దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన తెలంగాణలోని సిరిసిల్ల జిల్లా వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి పుణ్యక్షేత్రంలో బైపాస్ రోడ్డుకు సమీపాన ప్రతిపాదిత రైలుమార్గంలో భూములు కోల్పోతున్న రైతులకు సముచిత రీతిలో నష్టపరిహారం చెల్లించి న్యాయం చేయాల్సిందిగా రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ ను కోరారు.ఎంపీ రవిచంద్ర గురువారం మధ్యాహ్నం మంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను పార్లమెంటు లోని ఆయన ఛాంబర్ లో కలిశారు. శ్రీరాజరాజేశ్వర స్వామి కొలువైన వేములవాడ క్షేత్రం ప్రతినిత్యం వేలాదిమంది భక్తుల రాకపోకలతో దినదినాభివృద్ధి చెందుతుండడంతో పట్టణాభివృద్ధి సంస్థ కూడా ఏర్పాటైందని ఎంపీ రవిచంద్ర మంత్రి వైష్ణవ్ దృష్టికి తెచ్చారు.దైవ దర్శనం కోసం వచ్చే భక్తులు రోజురోజుకు పెరుగుతుండడం, పట్టణం విస్తరిస్తుండడం, మరింత అభివృద్ధి చెందుతున్నందున మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా కొత్తగా రైల్వే లైన్,స్టేషన్, బస్టాండుల నిర్మాణాలను



ప్రతిపాదించడంజరిగిందన్నారు.ఇందుకుగానుఏటా మూడు పంటలు పండే విలువైన భూములను 10 ఏండ్ల కిందటే అధికారులు సేకరించారని రైల్వే మంత్రి వైష్ణవ్ కు ఎంపీ రవిచంద్ర వివరించారు. అయితే, ఇప్పటిదాకా అక్కడ ఎటువంటి పనులు మొదలు కాలేదని,పంటలు వేయలేక, విక్రయవిక్రయాలు లేక 300 రైతు కుటుంబాలు ఆర్థికంగా దెబ్బతిని తీవ్ర ఇబ్బందులు పడుతుండడాన్ని ఎంపీ వద్దిరాజు మంత్రి వైష్ణవ్ దృష్టికి తెచ్చారు.భక్తుల వాహనాల పార్కింగ్ కోసం గుడికి సమీపాన ఉన్న చెరువు పక్క భూములను గతంలో ప్రభుత్వం సేకరించి ఎకరాకు 94లక్షల చొప్పున పరిహారంగా చెల్లిందని రైల్వే మంత్రికి సమర్పించిన వినతిపత్రంలో ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వేములవాడను సందర్శించిన సందర్భంలో భూములు కోల్పోయిన వారికి గతంలో కంటే మూడు రెట్లు పెంచి నష్టపరిహారం అందిస్తామన్న హామీ కార్యరూపం దాల్చకపోవడంతో రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని ఎంపీ వద్దిరాజు రైల్వే మంత్రి వైష్ణవ్ కు చెప్పారు.ఈ భూముల ప్రస్తుత మార్కెట్ ధర ఎకరాకు 3 కోట్లు ఉందని,ఆ విధంగా నష్ట పరిహారం అందించి న్యాయం చేయాల్సిందిగా బాధిత రైతుల పక్షాన ఎంపీ వద్దిరాజు రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ ను కోరారు.ఎంపీ రవిచంద్ర సమర్పించిన వినతిపత్రాన్ని మంత్రి వైష్ణవ్ సావధానంగా చదివి రైతులకు న్యాయం జరిగేలా తగు చర్యలు తీసుకుంటానని హామీనిచ్చారు.

# పట్టుదలతో పని చేద్దాం...

- ప్రభుత్వ పథకాలకు వన్నెతెద్దాం...
- ఉద్యాన పట్టు పరిశ్రమ శాఖ జిల్లా అధికారి ఎం.వి మధుసూదన్

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**





జిల్లాలోని ఉద్యాన పట్టు పరిశ్రమ శాఖను మీ సేవలతో నిబద్ధత క్రమశిక్షణ దృఢ సంకల్పంతో మరింతగా సేవలు అందించి ప్రభుత్వ పథకాలను రైతులకు అందజేయడంలో మంచి పేరు తెచ్చుకోవాలని జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమ శాఖ అధికారి ఎంవి మధుసూదన్ కోరారు. ఆర్థిక సంవత్సరం ముగింపు సందర్భంగా ఉద్యాన పట్టు పరిశ్రమ శాఖలో పనిచేసిన వివిధ సెక్షన్ల సిబ్బందిని జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమ అధికారి మధుసూదన్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంవి మధుసూదన్ మాట్లాడుతూ కలెక్టర్ ఆదేశాల మేరకు అద్భుతంగా పని చేసినందున, సకాలంలో పథకాలు పూర్తి చేసినందున, రాబోవు అదే సంవత్సరంలో కూడా ఇదే స్ఫూర్తితో పని చేయాలని రైతులకు సేవ చేయాలని కోరారు. దేశానికి అన్నం పెట్టే అన్నదాతకు సేవ చేయడం మన పూర్వజన్మ సుకృతం అని ఎం వి మధుసూదన్ తెలిపారు. రైతు లేనిదే రాజ్యం లేదని దేశానికి పట్టెడన్నం పెట్టే రైతుల సంక్షేమానికి మనందరం పాటు పడడం మన అదృష్టం అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అందజేస్తున్న బృహత్తర సంక్షేమ పథకాలను అన్నదాతలకు చేరవేయడంలో ఉద్యాన పట్టు పరిశ్రమ శాఖ తరపున మీరు రాబోవు రోజుల్లోనూ మరిన్ని సేవలు అందించి రైతులకు వెన్నెముకగా నిలవాలని ఎంవి మధుసూదన్ ఆకాంక్షించారు. రైతుల సేవ చేసే భాగ్యం మనకు రావడం సంతోషంగా స్వీకరించి ప్రభుత్వ లక్ష్యాలను నెరవేర్చడంలో కృషి పట్టుదలతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టు పరిశ్రమ డిడి ముత్యాలు, ఉద్యాన అధికారులు, సూపరిండెంట్ విజయ్ కుమార్, సిబ్బంది గురు నారాయణ ఖలీల్ పాషా, సిలార్, జహీర్ తదితరులను సన్మానించారు.



# హమాలీలకు యూనిఫామ్ దుస్తుల పంపిణీ





**నేలకొండపల్లి, కెరటం న్యూస్**

నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ లో పని చేస్తున్న 12 మంది హమాలీలు, ఒక దడవాయికి శుక్రవారం మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నుపూసల సీతారాములు రెండు జతల యూనిఫామ్ దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ మార్కెట్లో హమాలీలు తమ విధులను సక్రమంగా నిర్వర్తిస్తూ మార్కెట్ కమిటీకి సహకరించాలన్నారు. మార్కెట్ కి వచ్చే రైతులు ఎటువంటి ఇబ్బందులు పడకుండా ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వారికి సహకరించాలన్నారు. రెండు సంవత్సరాలకు ఒకసారి హమాలీలకు రెండు జతల యూనిఫామ్ దుస్తులను అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ గ్రేడ్ 3 సెక్రటరీ వి నాగేశ్వరి, సూపర్వైజర్ జి భాస్కరరావు, జేఎంఎస్ పవన్ కుమార్, మండల వ్యవసాయ అధికారి ఎం రాధా, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సూరేపల్లి రవి, కాంగ్రెస్ జిల్లా నాయకులు కొడాలి గోవిందరావు, మార్కెట్ కమిటీ సిబ్బంది పాల్గొన్నారు.

# నారాయణ పాఠశాలలో వేడుకగా 'అమ్మకు వందనం'

- కుటుంబ వ్యవస్థకు పునాది అయిన అమ్మను ప్రతి ఒక్కరూ గౌరవించాలి :ఏ.జి.ఎం రాంకీ

**వనం నాగయ్య, కెరటం న్యూస్**



స్థానిక జమ్మిబండ నారాయణ పాఠశాలలో 'అమ్మకు వందనం' కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యురాలు రేఖ అధ్యక్షతన అత్యంత వేడుకగా హైస్కూల్ విద్యార్థులకు నిర్వహించారు . ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ తల్లిని గౌరవంగా వేదిక వద్దకు తీసుకువచ్చి ఆమె కాళ్లు కడిగించడం అంటే బిడ్డలకు తల్లిని గౌరవించే సంస్కృతిని బోధించడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం అని తెలిపారు . ఈ సందర్భంగా 'అమ్మకు వందనం' అనే స్లోగన్ ద్వారా విద్యార్థిని , విద్యార్థులు తమ మాతృమూర్తులకు పాదపూజ చేసి , శాలువా , పూలతో ఘనంగా సత్కరించి ఆశ్చర్యకరమైన బహుమతులు అందచేసి వారిపై తమ ప్రేమను చాటుకున్నారు . విద్యార్థులు తమ తల్లితండ్రుల గొప్పతనాన్ని వివరిస్తూ వారి ప్రేమపూర్వక ఆశీర్వచనాలు తీసుకోవడం అందరి హృదయాలను అమితంగా కదిలించింది . తల్లితండ్రులు మాట్లాడుతూ నారాయణ విద్యాసంస్థలో తల్లితండ్రుల ప్రాముఖ్యతను తెలిపే ఇలాంటి మంచి కార్యక్రమం నిర్వహించడం ఈ వేదికపై తమ పిల్లల ప్రేమపూర్వక పలుకులు వింటుంటే తమకు ఎంతో సంతృప్తిని ఇచ్చిందని , కన్నీళ్లు తుడుచుకుంటూ అనాదభాష్పలు వస్తున్నాయని హర్షం వ్యక్తం చేస్తూ నేటితరానికి ముఖ్యంగా తమ పిల్లలకు మానవతా విలువలు వృద్ధి చేసే ఈ 'అమ్మకు వందనం కార్యక్రమం అద్భుతమని , నారాయణ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేశారు . ఈ కారక్రమానికి ముఖ్య అతిథిగా ఖమ్మం నారాయణ పాఠశాలల ఏ.జీ.ఎం యోగ రాంకీ పాల్గొని మాట్లాడారు . అమ్మను గౌరవించడాం వలన మన కుటుంబ వ్యవస్థ శాంతి సౌభాగ్యాలతో వర్ధిల్లుతుందనడంలో ఎలాంటి సందేహం లేదు అని ప్రస్తుత సమాజంలో కనుమరుగయిపోతున్న సంస్కృతి , సాంప్రదాయాలను కాపాడుతూ , విలువలతో కూడిన విద్యను , నైతిక ప్రవర్తను విద్యార్థులకు అందించడంలో తమ నారాయణ విద్యాసంస్థ అధిక ప్రాధాన్యత ఇస్తుందని , అమ్మ ప్రేమ అనంతం , అమ్మ మాట అమృతం , అమ్మ కరుణ అపారం , అమ్మ అనే మాటే అనిర్వచనీయం అని తెలిపారు . ఈ కార్యక్రమంలో ఖమ్మం ఆర్.ఐ క్రాంతి , ఈ టెక్నో కోఆర్డినేటర్ ప్రవీణ్ , ఈ-చాంప్స్ కోఆర్డినేటర్ వినోద , ఈ కిడ్స్ కోఆర్డినేటర్ నీలిమ , ఏ ఓ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.